# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 116 పేజీలు - 6 గురువారం 20 మార్చి 2025


## ఇలా అయితే.. పదేళ్లలో ప్రపంచం అంతం: నితీశ్ కుమార్

**తొలి అక్షరం/పాట్నా:** బీహార్ సీఎం నితీశ్ కుమార్ మరోసారి తన సహనాన్ని కోల్పోయారు. ఆర్జేడీ ఎమ్మెల్యే అసెంబ్లీలో మొబైల్ ఫోన్ వాడటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాగే కొనసాగితే పదేళ్లలో ప్రపంచం అంతం అవుతుందని అన్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. గురువారం అసెంబ్లీలో ఆర్జేడీ ఎమ్మెల్యే కుమార్ కృష్ణ మోహన్ మొబైల్ ఫోన్ వినియోగించడాన్ని సీఎం నితీశ్ కుమార్ గమనించారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

**● నక్సల్స్ ముక్త భారత్‌లో పెద్ద విజయమన్న అమిత్ షా**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 20:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో (22 మావోయిస్టులు మృతి చెందారు. దీంతో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలి ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో మావోలు హతమవుతున్నారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షా స్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్రం

వివరాలు 2లో




## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

**● కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు ● జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు ● నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి ● మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్ ● బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరుతోంది. ఇదొక అనిర్వచనీయ సందర్భం. ఉద్యోగాల్లో చేరుతున్న మీ అందరికీ అభినందనలు. మీరంతా తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములయ్యే అవకాశం వచ్చింది. జీవిత కాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణను ఒక అద్భుతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవడంలో మీరంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. 'ప్రజా ప్రభుత్వం-కొలువుల పండుగ' పేరిట పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కుటుంబ సభ్యుల నుంచి వారసత్వంగా మీకు చెందాల్సిన ప్రభుత్వ ఉద్యోగాలు గత ప్రభుత్వాలు దాదాపు 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టక పోవడంతో జీవితంలో అత్యంత విలువైన మీ సమయం కాలగర్భంలో కలిసిపోయింది. తెలంగాణ ఏర్పడితే ఖాళీలన్నింటినీ భర్తీ చేసి యువతలో ఒక విశ్వాసాన్ని, ఆత్మస్థయిర్యాన్ని పెంచడానికి ప్రభుత్వాలు పనిచేస్తాయని భావించారు. కానీ యువతీ యువకుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57,924 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం. ఉద్యోగం జీవితంలో వారికి ఒక మరుపురాని గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలోనూ

వివరాలు 2లో

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




2లో



## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

**- జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత**

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు

వివరాలు 2లో

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- 5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
- పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్

వివరాలు 2లో





## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

**తొలి అక్షరం/సూర్యాపేట,మార్చి20:** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్

వివరాలు 2లో

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం




2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**- హరీష్ రావు,మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత**




**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు

వివరాలు 2లో

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి20:** ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని



వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర,

వివరాలు 2లో

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్లో 22 మంది మావోల హతం

(మొదటి పేజీ తరువాయి)

నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు. అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు– లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు– హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది' అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు. కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు– ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపుర్ – దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు– నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం

● ఇద్దరు మహిళలు మృతి




**తొలి అక్షరం/మెదక్,మార్చి20:** మెదక్ జిల్లా పెద్దశంకరం పేట మండలం కోలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కోలపల్లి వద్ద ఆగి ఉన్న పర్యాటకుల బస్సును ఓ డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు మృతిచెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అయితే బస్సులో ఉన్నవారు కిందకు దిగడంతో భారీ ప్రాణనష్టం తప్పింది. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం నుంచి 40 మంది పర్యాటకులు టూరిస్టు బస్సులో తీర్థయాత్ర చేస్తున్నారు. ఈ క్రమంలో షిర్డీ నుంచి శ్రీశైలం వెళ్తున్నారు. అయితే గురువారం తెల్లవారుజామున బస్సు డ్రైవర్ చాయ్ తాగేందుకు కోలపల్లిలో ఓ హోటల్ వద్ద బస్సు నిలిపారు. వెనుకనుంచి వచ్చిన ఓ డీసీఎం.. బస్సుపైకి దూసుకెళ్లింది. దీంతో బస్సు వద్దే నిల్చున్న ఓ మహిళ అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జోగిపేటలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ మరో మహిళ చనిపోయారు. మిగిలినవారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. మృతులను నారాయణమ్మ (50), సూరప్పమ్మ (62)గా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

**తొలి అక్షరం/మహబూబాబాద్,మార్చి20:** కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు– పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

## ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది

(మొదటి పేజీ తరువాయి)

తొలి ఏడాదిలో ఇన్ని ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వాలు లేవు. ఉద్యోగాల నియామకాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఒక మోడల్ గా నిలబడింది. ఒక పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పనిచేస్తుంటే, కొందరు సోషల్ మీడియా ద్వారా కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. రుణమాఫీ చేసినందుకు రైతులు కోపంగా ఉంటారా. ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు మహిళలు కోపంగా ఉన్నారా. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించినందుకా, మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తి చేయడానికి ప్రోత్సహిస్తున్నందుకా, 50 లక్షల కుటుంబాలకు 200 లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించినందుకా. 43 లక్షల మంది ఆడబిడ్డల కోసం రూ. 500 లకే సిలిండర్ ఇస్తున్నందుకా. విద్యార్థినీ విద్యార్థుల కోసం 40 శాతం డైట్, 200 శాతం కాస్మొటిక్ చార్జీలు పెంచినందుకా, అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 57 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినందుకా, రోజూ 18 గంటలు పనిచేసినందుకా.. ఎందుకు కోపంగా ఉంటారని వేదిక ద్వారా సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఎస్.వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు– చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు– తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌నుముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040–23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ సభలో కేటీ–ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు– ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు– ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు– తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ–ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ–ఆర్ఎస్ పుట్టు–క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ–ఆర్ పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు– కాంగ్రెస్‌కు, ఇటు– బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు– రాధాకిషన్‌రావును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## అర్హత ఉన్నవారు భరణం కోరడం తగదు

● భరణం కేసులపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు




**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 20:** ఇటీవల కాలంలో విడాకులు, తప్పుడు కేసులను పేర్కొంటూ భర్తల్ని హింసించే భార్యల కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పాటు పరిస్థితులకు అనుగుణంగా లేని భరణాన్ని డిమాండ్ చేస్తున్నారు. వీటిపై ఇటీవల సుప్రీంకోర్టుతో పాటు– పలు హైకోర్టులు కీలక వ్యాఖ్యలు చేశాయి. తాజాగా, ఢిల్లీ హైకోర్టు మహిళ దాఖలు చేసిన భరణం పిటిషన్‌పై కామెంట్స్ చేసింది. సంపాదించే సామర్థం ఉన్న, అర్హత కలిగిన మహిళలు తమ భర్తల నుంచి మధ్యంతర భరణాన్ని కోరకూడదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. గురువారం ఓ కేసులో జస్టిస్ చంద్రధారి సింగ్ మాట్లాడుతూ.. సీఆర్‌పీసీ లోని సెక్షన్ 125(భార్యలు, పిల్లలు, తల్లిదండ్రుల పోష) జీవిత భాగస్వాముల మధ్య సమానత్వాన్ని కొనసాగించడానికి, భార్యలు, పిల్లలు, తల్లిదండ్రులకు రక్షణ కల్పించడానికి ఈ సెక్షన్ ఉద్దేశమని, 'పని చేయకుండా ప్రోత్సహించేందుకు కాదు' అని అన్నారు. దీంతో విడిపోయిన భర్త నుంచి మధ్యంతర భరణాన్ని నిరాకరిస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మహిళ దాఖలు చేసిన పిటిషన్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఆస్ట్రేలియా నుంచి మాస్టర్స్ డిగ్రీ, దుబాయ్‌లో పనిచేసిన అనుభవం కలిగిన మహిళ భరణాన్ని డిమాండ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. పిటిషనర్‌గా ఉన్న మహిళలకు ప్రపంచ వ్యవహారాలపై విస్తృత అవగాహన ఉందని, బలమైన విద్య నేపథ్యం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. జీవనోపాధి కోసం భాగస్వాములపై ఆధారపడే మహిళల మాదిరిగా కాకుండా, ఆమె స్వయంగా సంపాదించే అవకాశం ఉందని, భరణంపై ఆధారపడకుండా ఉద్యోగం వెతుక్కోవాలని కోర్టు ఆమెకు సూచించింది.

## రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు.తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురనున్నా యని, కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే గత పదిరోజుల నుంచి రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగగా ఎండ వేడిమికి ప్రజలు అల్లాడిపోయారు. రానున్న రెండు రోజులపాటు ద్రోణి ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశంఉండటంతోఉష్ణోగ్రతలుతగ్గుముఖంపట్టనున్నట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## కాటారంలో రంజాన్ శోభ: మంత్రి శ్రీధర్ బాబు ఇఫ్తార్ విందులో మైనారిటీల సంక్షేమానికి హామీ"



**తొలి అక్షరం/భూపాలపల్లి జిల్లా, మార్చ్ 20:** కాటారం మండల కేంద్రంలోని BLM గార్డెన్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి, వారికి స్వయంగా పండ్లను పంపిణీ చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అందరూ బాగుండాలి, అందరితో పాటు మనమూ బాగుండాలి" అనే ఆకాంక్షను వ్యక్తం చేశారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుంది. బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాం. రాబోయే రోజుల్లో మైనారిటీ పేదలకు ఇళ్లు, మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం" అని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల ప్రజలందరికీ ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మంత్రి గారు మాట్లాడుతూ, సర్వమతాల ప్రజలు సోదరభావంతో మెలగాలని, మతసామరస్యం పరిఢవిల్లాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి చేస్తున్న కృషిని, ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు.అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న మత పెద్దలు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల మధ్య సఖ్యత పెరుగుతుందని, అలాగే మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

### ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్
# రెండవ సంవత్సర పరీక్షలు
**- ఆనంద ఉత్సాహాలతో విద్యార్థిని, విద్యార్థులు**





**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షలు చాలా ఆనందంగా ఉత్సాహంగా ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రశాంతంగా రాసామంటూ మండల కేంద్రంలోని టీఎస్ ఆర్ జె సి బాలికలు ఆనందాల కేరింతలతో విజయోత్సవ ఉత్సాహాన్ని వ్యక్తపరిచారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలు సాధిస్తామని, ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం పరిచారు. టీఎస్ ఆర్ జె సి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో మాథ్స్ హౌస్ వినతా మేడం, కెమిస్ట్రీ అశోక్, జువాలజీ రామకృష్ణ సార్ , బోటనీ శృతి మేడం, ఫిజిక్స్ కల్పనా మేడం మరియు టీఎస్ ఆర్ జె సి విద్యార్థిని విద్యార్థులు ఆనంద ఉత్సాహాలతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలను గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో దిగ్విజంగా పూర్తి చేయడం జరిగింది.

# ఆకేరు వాగులో ఇసుక లభ్యత పరీక్షలు





**తొలి అక్షరం/నర్సింహులపేట మార్చి 20:** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్న విషయం పాఠకులకు విధితమే, దానిలో భాగంగా అకేరు వాగులోని ఇసుక లభ్యతపై పరీక్షలు నిర్వహించేందుకు, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రోజున నర్సింహులపేట మండల పరిధిలోని అకేరు వాగు పరివాహక ప్రాంతాలైన, కొమ్ముల వంచ, జయపురం, కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, బొడ్డి తండా మొదలగు ప్రాంతాలలో వెంకటరమణ,భూగర్భ ఖనిజ వనరుల( మైనింగ్) ఏ.డి, సురేష్ భూగర్భజల ఏ.డి, నీటిపారుదల శాఖ డి.ఈ.ఈ, రాజ్ కుమార్, తహశీల్దార్ నాగ రాజు ఇసుకలభ్యత పరీక్షలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, మండల గిర్దవర్ అఖిల్, మండల సర్వేయర్ నిత్య, వీఆర్ఏ కొమ్మినేని కృష్ణమూర్తి, తదితరులుపాల్గొన్నారు

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఓబీసీ డిపార్ట్మెంట్

- **అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టినందుకు ఘన సన్మానం**

**హైదరాబాద్, మార్చి 20 (తొలి అక్షరం) :** అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ఓబీసీ డిపార్ట్మెంట్ తరపున ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ దేశ బోయిన రవికుమార్, బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ఆయిల్ సీడ్స్ ఆపరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, టిపిసిసి ఓబిసి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి విక్రమ్ యాదవ్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



# స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలను ఒక ఓటు బ్యాంకుగా చూశారు

- **బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం తెస్తున్నందుకు సంతోషంగా ఉంది**
- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**
- **రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ**






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చ్20:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం తెస్తున్నందుకు సంతోషంగా ఉంది తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ బిసి మహాసభ తరపున ప్రత్యేక ధన్యవాదాలు మరియు తెలంగాణ బీసీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు షాద్నగర్ స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు మరియు శ్రీహరి ముదిరాజుకు మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ నీలం మధు ముదిరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు. బీసీలంతా రాజాధికార దిశగా విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని, ఈ బీసీ రిజర్వేషన్ చట్టం ద్వారా బీసీలకు న్యాయం జరిగిందని అలాగే ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి కేంద్రంలో కూడా ఈ బిల్లు పాస్ అయ్యేటట్టు చూడాలని దానికి బీసీలంతా కలిసికట్టుగా ఐక్యతను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు బిసి మహాసభ మెట్టుకాడి శ్రీనివాస్, ఆదేశానుసారం రంగారెడ్డి జిల్లా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలను ఒక ఓటు బ్యాంకు గా చూశారని ,వారిని ఎంతో అణిచివేతకు గురి చేశారని ఇకనైనా బీసీల శాసనసభలో ఈ బిల్లు ప్రవేశపెట్టడం, చాలా సంతోషకరమైన విషయం కావున బీసీలంతా ఒకటి కావాల్సిన సమయం ఆసన్నమైనది ,విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో తగిన రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనపాటి ప్రదీప్ కుమార్ మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ కురుమ మరియు ఉపాధ్యక్షులు పద్మ కృష్ణయ్య కార్మిక విభాగ నాయకులు కృష్ణాజి మరియు బిసి మహాసభ నాయకులు యాదయ్య ముదిరాజ్ మరియు మాధవాచారి, రంగారెడ్డి జిల్లా యువత ఉపాధ్యక్షులు మంగ అశోక్ ముదిరాజ్ కార్యనిర్వాకులు ఎంఎంకె మల్లేష్ చల్ల భరత్ కార్తీక్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ మండల అధ్యక్షుడు సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి 20:** తొర్రూర్ మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందడంతో, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా వారు రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చుంచు సంతోష్ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.సుంచు రాములు ఒక మంచిమనిషిగా, కుటుంబానికి భరోసాగా నిలిచారు. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు" అని అన్నారు.ఈ బాధను భరించే శక్తిని భగవంతుడు కుటుంబానికి ఇవ్వాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబానికి అండగా ఉంటాను" అని పేర్కొన్నారు..ప్రమాదకాలంలో, కష్ట సమయాల్లో ప్రజలకు అండగా ఉండటమే నిజమైన ప్రజా సేవ" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మండల నేతలు, మహిళా నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి పండ్ల మార్కెట్‌ను మంత్రి కొండ సురేఖతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**తొలి అక్షరం/హనుమకొండ, మార్చి 20:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలోని ముసలమ్మకుంట గ్రామ శివారు లో నూతన మామిడిపండ్ల మార్కెట్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత అధికారులు మంత్రి సురేఖని ఎమ్మెల్యే నాగరాజు ను ఘన స్వాగతం పలికారు. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజుకు అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం రైతుల దగ్గరి నుంచి తీసుకొని వచ్చిన మామిడి పండ్లను వ్యాపారస్తుల కొనుగోలును ప్రారంభించారు. మామిడి పండ్లను ఎక్కువ ఉత్పత్తి చేస్తున్న పెద్ద ఆసామి నిమ్మానీ శేఖర్ రావుని,మంత్రి సురేఖ, ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పండ్ల మార్కెట్ వచ్చేవారి కోసం నా సీడీఎఫ్ నిధుల నుంచి మర్గుదొడ్లకు రూ. 10 లక్షల మంజూరు చేస్తానన్నారు. పండ్ల మార్కెట్ అభివృద్ధి కోసం డిపిఆర్ తయారు చేయించి మంత్రుల సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మేని రవీందర్ రెడ్డి, పండ్ల మార్కెట్ అధ్యక్షుడు వెల్ది సాంబయ్య స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ వ్యవసాయ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూర్‌లో గల్లీ గల్లీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి 20:** తొర్రూర్ పట్టణంలోని పలు వార్డులను మున్సిపల్ అధికారులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులను పరిశీలించారు.ఇన్ కంప్లీట్ గా ఉన్న రోడ్ల వల్ల స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకుని, వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిగల్లీ గల్లీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించారు. స్థానిక ప్రజలు తాగునీటి సమస్య, డ్రైనేజీ లీకేజీలు, మురుగు కాల్వల నిర్వహణలో లోపాలు తదితర అంశాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి వివరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే , సంబంధిత మున్సిపల్ అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్శన సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. పట్టణ అభివృద్ధి మా ప్రాధాన్యమే. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలను వేగంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా అధికారులపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు..అసంపూర్తిగా ఉన్న రహదారులు, డ్రైనేజీలు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి. నాణ్యతా ప్రమాణాలను పాటించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులను సమయానికి పూర్తి చేయాలి. పట్టణంలో మురుగు కాల్వలు మళ్లీ పూడిపోకుండా ప్రణాళికాబద్ధంగా శుభ్రపరచాలి."అని స్పష్టం చేశారు.ఈ పర్యటనతో ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయడం వల్ల, త్వరలోనే అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రజలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కమిషనర్, మాజీ వార్డు కౌన్సిలర్లు, బ్లాక్ మరియు పట్టణ అధ్యక్షులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# తొర్రూర్‌లోని హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పరిశీలించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మార్చి 20:** తొర్రూర్ పట్టణ అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ అధికారులతో కలిసి పలు పనులను పరిశీలించారు. హరిపిరాల రోడ్డులో అమృత్ పైప్‌లైన్ పనుల పురోగతిని తనిఖీ చేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తొర్రూర్ పట్టణంలోని తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పైప్‌లైన్ ఎంతో కీలకమని, నిర్దేశిత గడువులోనే పనులు పూర్తి చేయాలని సూచించారు.తొర్రూరు పట్టణంలోని పెద్దచేరువ వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా రూ.5 కోట్లు మంజూరు చేసిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తొర్రూర్ పట్టణ అభివృద్ధికి ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంతో ప్రజలకు విశ్రాంతి కోసం ఒక అందమైన విహార స్థలం లభిస్తుంది. పర్యాటక అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, గ్రీనరీతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయి అని అన్నారు..ఎమ్మెల్యే పనుల నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పనులను వేగంగా పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# దశ దిన కర్మకు హాజరు అయిన డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్





**తొలి అక్షరం/డోర్నకల్ మార్చి 20:** బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ గారు అనెపురం రెవెన్యూ గ్రామ పంచాయతీ యలమంచిలి తండా లో ఇటీవల స్వర్గస్థులు అయిన బాణోత్ లాలమ్మ గారి దశ దిన కర్మ కు హాజరు అయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం వారి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి మరియు సప్త భవాని మాతల మనో ధైర్యం ప్రసాదించాలి అని కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ భద్రు నాయక్, వీరన్న నాయక్, శ్రీను నాయక్ గారి అమ్మగారు అయిన లాల్లమ్మ గారు తొలిదశ అనేపురం రెవెన్యూ గ్రామ నాయకులు బాణోత్ భావ్ సింగ్ గారి సతీమణి గారు.ఈ కార్య క్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్, బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ నాయక్ గారు, తండా నాయకులు భీమా నాయక్,సిరి నాయక్, లాలు నాయక్ , కీరు నాయక్,చందు నాయక్, రామ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్లో పదో తరగతి పరీక్ష గదులను పరిశీలించిన తహసిల్దార్ నాగరాజు




**తొలి అక్షరం/నరసింహుల పేట 20 మార్చి:** శుక్రవారంఉదయం 10 వ తరగతి పరీక్షలు జరుగు సెంటర్.తెలంగాణ మోడల్ స్కూల్ ను సందర్శించడం జరిగింది.పరీక్షలు నిర్వహించే గదులలో ఉన్న టేబుల్స్, ఫ్యాన్స్, కరెంటు సదుపాయాలను టాయిలెట్స్ మరియు మంచినీటి సదుపాయాలను స్కూల్ ప్రిన్సిపాల్‌తో కలసి సందర్శించడం జరిగింది. విద్యార్థులు పరీక్షలకు సకాలములో హాజరు కాగలరు.సమచారం నిమిత్తం తెలుప నైనది. స్థానిక తసిలార్ సిహెచ్ నాగరాజు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని ఆయన సూచించారు మోడల్ స్కూల్ హెచ్‌ఎం రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్తు సిబ్బందికి పనిముట్లు పంపిణీ



**తొలి అక్షరం/నరసింహుల పేట 20 మార్చి:** అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయుటకు నరసింహుల పేట మండలంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పెద్ద నాగారం సబ్ స్టేషన్ లో తొర్రూర్ డి ఈ మధుసూదన్ మరియు ఏ ఈ.పాండు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది అందరు సకాలంలో అందుబాటులో ఉండి విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూడాలని సూచించారు అలాగే విద్యుత్ సిబ్బందికి పనిముట్లను ఎర్త్ డిశ్చార్జ్ రాడ్లను మరియు హెల్మెట్లు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్లు , లైన్మెన్లు, అసిస్టెంట్ లైన్మెన్లు మరియు సిబ్బంది తోపాటు తదితరులుపాల్గొన్నారు

## జాతీయ స్థాయి చౌక్ బాల్ క్రీడలలో మేధా స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చ్20:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని మేధాహైస్కూల్ విద్యార్థులు గుంటి ప్రవస్థి 8వ తరగతి, ఆంగోత్ ఇంద్రజ 7వ తరగతి. రాష్ట్రస్థాయిలో చౌక్ బాల్ క్రీడలలో రాణించి, ఈ నెల 21 నుండి 23 వరకు సాయినగర్, షిర్డి మహారాష్ట్రలో నిర్వహిస్తున్న 14వ జాతీయ చౌక్ బాల్ జాతీయ స్థాయి సబ్-జూనియర్ కి ఎంపికయ్యారు.పాఠశాల డైరెక్టర్స్ జగన్మోహన్ రెడ్డి,సుజాత, ప్రిన్సిపాల్ రమణ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ శ్రీదేవి విద్యార్థులను అభినందించి, జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆశించారు. బాలికలను క్రీడల పట్ల ఆసక్తిని కలిగించి, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, వ్యాయామ ఉపాధ్యాయులు సేవ్యా నాయక్, శివకుమార్, సుభాష్ లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## ఆలయానికి 65వేలు బహుమానం

**తొలి అక్షరం/ఖానాపూర్ మర్చి 20:** ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామస్తులు జటంగి గంగ - సోమయ్యలు గ్రామంలోని "శ్రీ భూ నీలా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలోని"స్వామివారి గర్భగుడి ప్రధాన ద్వారము తలుపులకు రు 65000 ల ఖర్చుతో "ఇత్తడి తోడుగును " చేపించి ఆలయ కమిటీకి అందచేయడం జరిగింది.వీరికి స్వామి వారి కృప ఎల్లవేళలా ఉండాలని కమిటీ తరపున స్వామివారిని కోరుకుంటున్నాము. ఆలయకమిటీ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనర్సయ్య,సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్, ఆలయ అర్చకులు వేణు స్వామి, కమిటీ సభ్యులు ఓరుగంటి పుల్లయ్య, సొల్లేటి హేమాంబరాచారీ పాల్గొనడం జరిగింది.

## టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

- దంతాలపల్లి డాక్టర్ చైతన్య ఆదేశాల మేరకు అవగాహన సదస్సు





**తొలి అక్షరం/నరసింహుల పేట 20:** మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చైతన్య ఆదేశాల మేరకు టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి పై అవగాహన విద్యార్థులకు మరియు స్కూల్ స్టాఫ్ కు కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో జెడ్పి హై స్కూల్ హెడ్మాస్టర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఈ వ్యాధిపై పిల్లలతో పాటు మా ఉపాధ్యాయులు కూడా సహకరించగలమని తెలియజేశారు. టీబీ వ్యాధి భయపడే జబ్బు కాదు నయమయ్యే జబ్బు ,"డ్రాప్లేట్ ఇన్ఫెక్షన్- తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందును. టీబీ వ్యాధి నాలుగు లక్షణాలు( 4- కీ పాయింట్స్). 1) రెండు వారాలకు మించి తెమడ తో కూడిన దగ్గు 2) రాత్రి వేళల్లో చెమటతో జ్వరము వచ్చిపోవడం 3) ఆకలి మందగించడం 4) బరువు తగ్గడం పై నాలుగు లక్షణాలు కలిగినటువంటి అనుమానిత క్షయ వ్యాధి రోగులు వెంటనే గ్రామంలోని ఏ ఏ ఎం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ /ఉపకేంద్రము లేదా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వెళ్లి నా తెమడ పరీక్ష ఉచితంగా చేయడం జరుగునని పరీక్ష నిర్ధారణలో భాగంగా వెంటనే ఆరు నెలలకు మందులు ఇవ్వడంతో పాటు రోగి బ్యాంకు ఖాతాలో నేరుగా ప్రతి నెల 1000 రూపాయల చొప్పున పౌష్టికారము తీసుకోవడం కొరకు జమ చేయబడును. అదే విధంగా ప్రతి నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి రోగులకు కేర్ అండ్ సపోర్ట్ గ్రూప్ మీటింగ్ కండక్ట్ చేయడం జరుగును.. పై లక్షణాలు కలిగిన వారు వెంటనే పరీక్షలు చేయించుకొని 2030 సంవత్సరం వరకి టీబి వ్యాధి భారతదేశం మొత్తంలో లేకుండా చేయడమే లక్ష్యంగా ,మార్చి 24 వ తారీకు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చైతన్య ఈ క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సందేశం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో టీబిమోడల్ పర్సన్ తల్లాడ చలపతి. హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్. ఎంఐ హెచ్.పి డాక్టర్ అన్వేష్. ఏఎన్ఎంలు ప్రసన్నకుమారి. కృష్ణవేణి ఆశా వర్కర్లు వెంకటలక్ష్మి జ్యోతి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఉపవాస ధర్మాన్ని పూర్తిచేసే పవిత్ర క్షణమే ఇఫ్తార్

- బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్
- ఆర్టీసీ కాలనీ మజీదు వద్ద మైనార్టీ నాయకుడు సాధక్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**తొలి అక్షరం/షాద్ నగర్,మార్చ్20:** రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను పూర్తిచేసే పవిత్ర క్షణాన్ని ఇఫ్తార్ గా పిలుస్తారని బీఆర్ఎస్ యువ నాయకుడు వై.రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల మజీదు వద్ద మైనార్టీ నాయకుడు సాదక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు చేస్తే మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇందులో బాగానే ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఉపవాస దీక్షలను విరమించే ఇఫ్తార్ విందును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చింటూ, సుధీర్, బిక్షపతి, మోబిన్ ఘోరీ, చీపిరి రవి యాదవ్, మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నిజాం, షబ్బీర్, మహమూద్, పవన్ సింగ్, విష్ణు, శివ పాల్గొన్నారు.

## కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**తొలి అక్షరం/కరీంనగర్, మార్చి20:** హాస్టల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ప్రకారమే నాణ్యమైన పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హుజురాబాద్ మండలం బోర్నపల్లిలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ద్వారా ప్రభుత్వం అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నదని తెలిపారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలను పక్కా భవనంలోకి మార్చే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ రాణి పాల్గొన్నారు.



## త్వరలో ఉపాధ్యాయులకు నగదు రహిత హెల్త్ కార్డులు

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి






**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలోని సమావేశంలో మాట్లాడిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి, శ్రీపాల్ రెడ్డి త్వరలోనే ఉద్యోగ ఉపాధ్యాయులకు పూర్తిగా నగదు రహిత చికిత్స అందించే విధంగా హెల్త్ కార్డులు ఇస్తామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ సదుపాయము ప్రైవేటు ఉపాధ్యాయులకు కూడా వర్తింప చేసే విధంగా ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన అనంతరం తొలిసారిగా తన సొంత మండలం గా భావించే నెక్కొండ మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా వారి గొంతులు శాసనమండలి లో వినిపిస్తానని, సిపిఎస్ విధానం రద్దు, ఏకృత సర్వీస్ నిబంధనల రూపకల్పన, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైం స్కేలు వచ్చే విధంగా, మే మాసంలో బదిలీలు పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు ఇప్పిస్తాననిఅన్నారు.ఈ సమావేశంలో శ్రీపాల్ రెడ్డిని నెక్కొండ హైస్కూల్ నందు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్నమాల , నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రంగారావు , పిఆర్టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి యాకూబు రెడ్డి ,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపోలు యాకయ్య , నల్లబెల్లి మండల అధ్యక్షులు నక్కిరెడ్డి మహేందర్ , మండల మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి , ఉపాధ్యాయులు వినయ్ కుమార్ , రమేష్ ,లక్ష్మణ్ , బండారి రమేష్ , ఐలయ్య సార్, ఎమ్మార్సీ సిబ్బంది మరియు ఎస్ఎస్ఏ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం
- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ మార్చి 20:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బొల్లికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చెంద కూడదని సూచించారు. ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ నర్సంపేట కోర్ట్ ఏజీపీ బండి శివకుమార్, నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామారాపు రాము,మాజీ సర్పంచ్ శ్రీధర్, చంద్రు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలందరినీ నిరుత్సాహపరిచిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్

- వ్యవసాయ, సంక్షేమ రంగాలను విస్మరించిన కాంగ్రెస్
- బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్



**మరిపెడ మార్చ్ 20(తొలి అక్షరం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ బీజేపి మరిపెడ మండల మాజీ అధ్యక్షుడు బింగి రమేష్ యాదవ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మహిళలు, నిరుద్యోగ యువత కోసం తగిన విధంగా నిధులు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. వ్యవసాయ, సంక్షేమ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. గత బడ్జెట్లో కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండానే, కొత్త బడ్జెట్లో ఆశాజనకమైన కేటాయింపులు లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్, వృత్తి నైపుణ్య అభివృద్ధి కోసం సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. కుల వృత్తులపై ఆధారపడిన దళితులు, గొల్ల కురుమలు, ముదిరాజులు, గంగపుత్రులు, గౌడ కార్మికులు, చేనేత వృత్తిదారులు, బీడీ కార్మికులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, చిన్న, భారీ నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం తగిన నిధులు కేటాయించలేదని బింగి రమేష్ యాదవ్ అన్నారు. పేదల కోసం కేవలం పత్రాలపై మాత్రమే ప్రణాళికలు కనిపిస్తున్నాయని, అమలు విషయంలో స్పష్టత లేదని తెలిపారు. బిజేపీ పార్టీ ఈ బడ్జెట్ను పూర్తిగా పేదలను విస్మరించినదిగా చూస్తోందని, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని బింగి రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ ఆకుల హరికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



# విడాకులు తీసుకున్న చాహల్, ధనశ్రీ

● విడాకులు మంజూరు చేసిన బాంద్రా ఫ్యామిలీ కోర్టు

● ధన శ్రీకి రూ.4.75 కోట్లు భరణం చెల్లింపు

భారత స్పిన్నర్ యజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకున్నారు. ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేసినట్లు చాహల్ తరఫు న్యాయవాది నితిన్ కుమార్ గుప్తా వెల్లడించారు. విడాకుల పిటిషన్ విచారణ కోసం చాహల్, ధనశ్రీ గురువారం కోర్టుకు వచ్చారు. అయితే విడాకులు కోరుతూ ఈ జంట ఫిబ్రవరి 05న ఫ్యామిలీ కోర్ట్?ను ఆశ్రయించింది. తాము పరస్పర అంగీకారంతో విడిపోతున్నందు వల్ల 6 నెలల కూలింగ్ పీరియడ్?ను మినహాయించాలని కోర్టును కోరింది. దీనిని ఫ్యామిలీ కోర్టు తిరస్కరించింది. దీంతో ఈ జంట బాంబే హై కోర్టును ఆశ్రయించగా, పరస్పర అంగీకారం ఉన్నప్పుడు విరామ గడువు అవసరం లేదని ఇటీవల రద్దు చేసింది. విడాకుల పిటిషన్‌పై గురువారం నాటికి నిర్ణయం తీసుకోవాలని ఫ్యామిలీ కోర్టును ఆదేశించింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన కోర్టు చాహల్, ధనశ్రీకి విడాకులు మంజూరు చేసింది. అలాగే ధన శ్రీకి భరణం కింద రూ.4.75 కోట్లు ఇవ్వడానికి చాహల్ అంగీకరించినట్లు సమాచారం. ఈ మొత్తంలో చాహల్ ఇప్పటికే రూ. 2.37 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది. కూలింగ్ పీరియడ్ పిటిషన్‌ను తోసిపుచ్చినందున భరణం కింద చెల్లించాల్సిన మిగతా మొత్తాన్ని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంది. చాహల్, ధనశ్రీ వివాహం 2020లో జరిగింది. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండే ఈ జంట గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి చాహల్ పదాన్ని తొలగించడం వల్ల వీరు విడిపోతున్నారని వార్తలొచ్చాయి. తాజాగా వారిద్దరికి విడాకులు మంజూరయ్యాయి. కాగా, మార్చి 21నుంచి చాహల్ ఐపీఎల్? టోర్నమెంట్?లో బిజీగా ఉండనున్నాడు. ఈ సీజన్?లో చాహల్ పంజాబ్ కింగ్స్? ఫ్రాంచైజీకి ఆడనున్నాడు. గతేడాది జరిగిన మెగావేలంలో పంజాబ్? రూ.18 కోట్ల భారీ ధరకు చాహల్?ను కొనుగోలు చేసింది.

# బంతికి ఉమ్మి రాయడంపై నిషేధం తొలగింపు

● ఐపీఎల్‌కు బీసిసిఐ గ్రీన్ సిగ్నల్

ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా బీసీసీఐ ఓ నిర్ణయం తీసుకుంది. బంతికి ఉమ్మి రాయడంపై ఉన్న నిషేధాన్ని తొలగించింది. గురువారం ముంబయిలో ఐపీఎల్ కెప్టెన్ల సమావేశం జరిగింది. మెజారిటీ కెప్టెన్‌లు బంతికి లాలజలం రాయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలనే ప్రతిపాదనకు అంగీకరించారు. దీంతో బీసీసీఐ తాజా నిర్ణయం తీసుకుంది. బంతిని రివర్స్ స్వింగ్ చేసే క్రమంలో పేసర్లు ఉమ్మిని బంతికి రాస్తుంటారు. ప్రధానంగా టెస్టు క్రికెట్లో దీని ప్రభావం ఎక్కువ. కానీ, కరోనా సమయంలో ఐసీసీ బంతిపై ఉమ్మి రాయడాన్ని నిషేధించింది. తర్వాత ఐపీఎల్‌లోనూ దీన్ని అమలు చేశారు. భారత స్టార్ పేసర్ మహ్మద్ షమి, టిమ్ సౌథీతో పాటు చాలా మంది పేసర్లు ఈ మధ్య ఉమ్మిపై నిషేధాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఐపీఎల్‌లో నిషేధం ఎత్తివేయడం వల్ల ఐసీసీ కూడా ఆ దిశగా చర్యలు తీసుకోక తప్పకపోవచ్చు. కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో సలైవా వాడటంపై నిషేధం విధించారని, ఇప్పుడు పరిస్థితులు మెరుగు పడిన నేపథ్యంలో తిరిగి ఆ వెసులుబాటును కల్పించాలని పలువురు క్రికెటర్లు కోరుతున్నారు. భారత్ వెటరన్ మహ్మద్ షమీ, సౌతాఫ్రికా మాజీ పేసర్ వెర్నన్ ఫిలాండర్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ టిమ్ సౌతీ ఈ వెసులుబాటును కలిపించాలని ఐసీసీని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో ఈ వెసులుబాటును కల్పించడం, చాలామంది బౌలర్లు ఊరట కలిగించనుంది. నిజానికి టెస్టుల్లో ఈ వెసులుబాటు వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. అయితే వైట్ బాల్ క్రికెట్లో కూడా ఎంతో కొంత ప్రయోజనం ఉంటుందనే నేపథ్యంలోనే ఐపీఎల్ యాజమాన్యం ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపిందనే టాక్ నడుస్తోంది. ఇప్పటివరకు డీఆరెస్ అంటే డెసిషన్ రివ్యూ సిస్టమ్ ను కేవలం ఔట్, నాటౌట్ , నోబాల్, వైడ్ బాల్ వరకే లీగ్ లో వాడేవారు. ఈ ఎడిషన్ నుంచి హైట్ వైడ్ బాల్ కు కూడా వాడనున్నట్లు తెలుస్తోంది. బ్యాటర్ పై నుంచి బంతి వెళ్లినప్పుడు అది వైడ్ బాల్, అవునో కాదో తేల్చేందుకు డీఆరెస్ ను వాడేందుకు ఆటగాళ్లకు అనుమతి లభించనుంది. ఈ క్రమంలో ఆట మరింత ఆసక్తిగా మారనుంది. తాజాగా ఈ నిబంధన గురించి కూడా మీటింగ్ లో చర్చించే అవకాశముంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే, ఈ నిబంధనను అమలు పరిచే అవకాశాలే ఎక్కువగాఉన్నాయి. ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు.. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తలపడనుంది.



# హెచ్‌సీఏలో భారీ అవినీతి..

● రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ)లో భారీ అవినీతి జరిగింది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియానికి సంబంధించి కొనుగోళ్లలో క్విడ్ ప్రోకో జరిగిందని తాజాగా ఈడీ జరిపిన విచారణలో తేలింది. రూ.90లక్షలకుపైగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తోంది. అప్పటి హెచ్ సీఏ వైస్ ప్రెసిడెంట్, ట్రెజరర్ సురేందర్ అగర్వాల్ కుటుంబంతో ఈ కుంభకోణానికి సంబంధాలు ఉన్నట్లు తేలింది. క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీల కొనుగోళ్లలో క్విడ్ ప్రొకో జరిగినట్టు గుర్తించింది. కాంట్రాక్ట్ కంపెనీల నుంచి సురేందర్ అగర్వాల్ కుటుంబ సభ్యుల అకౌంట్లకు మనీలాండరింగ్ జరిగినట్టు ఆధారాలు గుర్తించింది. దీంతో సురేందర్ అగర్వాల్, ఆయన భార్య, కొడుకు, కోడలికి చెందిన రూ.51.29 లక్షల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. ఈ మేరకు ఈడీ హైదరాబాద్ జోనల్ ఆఫీస్ తాజాగా ప్రకటన వెలువరించింది. భారత మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌గా ఉన్న సమయంలో వైస్ ప్రెసిండెంట్, ట్రెజరర్‌గా సురేందర్ అగర్వాల్ వ్యవహరించారు. వీరి హయాంలో 2019%-%2022 సంవత్సరాలకు గాను బీసీసీఐ నిధులు మంజూరు చేసింది. ఆ నిధులతో ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అవసరమైన క్రికెట్ బాల్స్, జిమ్ పరికరాలు, బకెట్ కుర్చీలు, అగ్నిమాపక పరికరాలు పర్చేజ్ చేశారు. అయితే ఈ నిధుల్లో భారీగా అక్రమాలు జరిగినట్టు అప్పటి ఫోరెన్సిక్ ఆడిట్ రిపోర్ట్‌లో వివరాలు బయటకు వచ్చాయి. దీంతో 2023 అక్టోబర్‌లో హెచ్‌సీఏ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఉప్పల్ పోలీసులు నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన ఈడీ.. మనీలాండరింగ్ కోణంలో నిధుల దుర్వినియోగంపై దర్యాప్తు చేసి, వివరాలు సేకరించింది. ఉప్పల్ స్టేడియానికి పరకరాల సప్లయ్ చేసేందుకు సారా స్పోర్ట్స్, ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్, బాడీ డ్రెంచ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చారు. సాధారణం కంటే కుట్రపూరితంగా అధిక ధరలతో లావాదేవీలు నిర్వహించడంతో, ఇలా అక్రమంగా వచ్చిన లాభాలు ఆయా కంపెనీల నుంచి సురేందర్ కుటుంబ సభ్యులకు బదిలీ అయ్యాయి. సురేందర్ భార్య పేరుతో ఉన్న కేబీ జ్యువెలర్స్‌కు, ఆయన కొడుకు అక్షిత్ అగర్వాల్ వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్లకు సారా స్పోర్ట్స్ అకౌంట్ నుంచి రూ.17 లక్షలు జమ అయ్యాయి. అలాగే మరో సంస్థ ఎక్సలెంట్ ఎంటర్‌ప్రైజెస్ ద్వారా అక్షిత్ అకౌంట్‌కు రూ. 21.86 లక్షలు డిపాజిట్ అయ్యాయి. అలాగే బాడీ డ్రెంచ్ ఇండియా అకౌంట్ నుంచి రూ. 52 లక్షలు బదిలీ అయ్యాయని దర్యాప్తులో తేలింది. ఇలా క్విడ్ ప్రో కో విధానంలో సురేందర్ కుటుంబ సభ్యులకు మొత్తం రూ. 90.86 లక్షలు చేరినట్టు ఆధారాలు సేకరించింది. దీని అధారంగా కేసు నమోదు చేసిన ఈడీ, దర్యాప్తు చేస్తోంది. అయితే తాజాగా ఈ కుంభకోణంపై క్రికెట్ ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే దేశవాళీలో హైదరబాద్ జట్టు ఆటతీరు అంతంతమాత్రమేనని, ఇక ఇలాంటి కుంభకోణాలతో అటు హైదరాబాద్, ఇటు తెలంగాణ పరువు మంట కలిసిందని వాపోతున్నరు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఐపీఎల్ కప్పు కోసం రికీ పాంటింగ్ పూజలు!



ఐపీఎల్ 2025 కోసం అన్ని టీమ్స్ ప్రాక్టీస్ చేస్తుంటే ఓ టీమ్ మాత్రం పూజలు చేస్తోంది. అది కూడా ఏ సాధారణ పూజలు కాదు.. పెద్ద పెద్ద హోమాల రేంజ్‌లో చేస్తున్నారు. ఆ పూజలు చూస్తే ప్రత్యర్థులు కూడా భయపడి వారితో మ్యాచ్‌లు ఓడిపోయేలా ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ పుట్టినప్పటి నుంచి ఆడుతన్నా.. ఒక్కసారి కూడా ట్రోఫీ గెలవలేదు. వారితో పాటు ఢిల్లీ క్యాపిటల్స్, ఆర్సీబీ కూడా కప్పు కొట్టకపోయినా.. వాళ్లకున్నంత ఫ్యాన్ బేస్ కూడా పంజాబ్‌కు లేదని చెప్పు కోవచ్చు. ట్రోఫీ గెలిచేందుకు వాళ్లు చాలా సార్లు టీమ్‌లను మార్చేశారు. కెప్టెన్లను ఎన్ని సార్లు మార్చారో లెక్కేలేదు. అలాగే అనేక సార్లు జెర్సీలు, జెర్సీ రంగులు, లోగోలు ఏకంగా టీమ్ పేరు కూడా మార్చుకున్నారు. ఎన్ని మార్చినా, ఏం చేసినా వాళ్లకు కప్పు మాత్రం రాలేదు. అయితే ఈ సారి మాత్రం కప్పు కచ్చితంగా కొట్టాలనే ఉద్దేశంతో ఏకంగా భారీ భారీ పూజలు కూడా చేస్తున్నారు.అయితే ఈ పూజలో పంజాబ్ కింగ్స్ ఆటగాళ్లతో పాటు ఆ జట్టు హెడ్ కోచ్, ఆస్ట్రేలియా దిగ్గజ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పాల్గొన్నాడు. అక్కడున్న పూజారులు పూజలు చేయిస్తుంటే.. ఆయన పూజలో పాల్గొన్నారు. ఈ పూజలు చూస్తుంటే ఈ సారి కప్పు పంజాబ్ కొట్టేలా ఉందని అభిమానులు సరదాగా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ పూజలు పంజాబ్ కింగ్స్‌కు ఎంత వరకు కలిసి వస్తాయో, వారికి మొదటి ఐపీఎల్ ట్రోఫీని అందిస్తాయో లేదో చూడాలి. ఇక పోతే పంజాబ్ కింగ్స్ టీమ్‌కు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా ఉన్న విషయం తెలిసిందే. ఓవరాల్‌గా పంజాబ్ టీమ్ కూడా బాగుంది.



## రాజస్థాన్ రాయల్స్‌తో మ్యాచ్‌కు

# జంపాకు నో ఛాన్స్!




ఐపీఎల్ 2025 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు తెరలేవనుంది. ఆదివారం ఉప్పల్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది. గతేడాది తృటిలో టైటిల్ చేజార్చుకొని రన్నరప్‌గా నిలిచిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి విజేతగా నిలవాలనే పట్టుదలతో ఉంది. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంతో టీమ్ బలహీనతలను అధిగమించిన సన్‌రైజర్స్.. పేపర్‌పై భీకరంగా కనిపిస్తోంది. ఇప్పటికే జట్టు ఆటగాళ్లంతా హైదరాబాద్ చేరి ముమ్మరంగా సాధన చేస్తున్నారు. తొలి మ్యాచ్ నుంచే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ అత్యుత్తమ జట్టును బరిలోకి దించనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నేపథ్యంలో జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోవడంతో టీమ్ కాంబినేషన్ ఎలా ఉంటుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వేలానికి ముందే కోర్ టీమ్ సభ్యులను రిటైన్ చేసుకోవడం ఆరెంజ్ ఆర్మీకి కలిసొచ్చే అంశం. వేలానికి ముందే అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను సన్‌రైజర్స్ రిటైన్ చేసుకుంది. గత సీజన్‌లో ఈ ఇద్దరూ పరుగుల విధ్వంసం సృష్టించారు. జట్టుకు అదిరిపోయే ఆరంభాలను అందించారు. ఈ క్రమంలోనే ఈ జోడీనే మరోసారి సన్‌రైజర్స్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించనుంది. ప్రస్తుతం ఈ ఇద్దరూ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. జట్టులోకి కొత్తగా వచ్చిన ఇషాన్ కిషన్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. అయితే టాప్-3 బ్యాటర్లు లెఫ్టాండర్సే కావడం సన్‌రైజర్స్‌ను ఆందోళనకు గురి చేస్తోంది. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం ఆలోచిస్తే టాప్-3 బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయవచ్చు.మిడిలార్డర్‌లో తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డితో పాటు హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్ బరిలోకి దిగనున్నారు. గతేడాది నితీష్, క్లాసెన్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అభినవ్ మనోహర్ కూడా చెలరేగితే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు తిరుగుండదు. అభినవ్ మనోహర్‌కు ఫినిషర్‌గా గుర్తింపు ఉంది. ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపాకు తుది జట్టులో చోటు దక్కే అవకాశాలు లేవు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అభినవ్ మనోహర్‌లు స్పిన్ బౌలింగ్ చేయగలరు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ బరిలోకి దిగనున్నాడు. ఈ క్రమంలోనే బ్యాటింగ్ డెప్త్ కోసం పేస్ ఆల్‌రౌండర్ అయిన వియాన్ మల్డర్‌ను ఆడించే అవకాశం ఉంది. ఉప్పల్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండనున్ననేపథ్యంలో సన్‌రైజర్స్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వనుంది. స్పిన్నర్ కావాలని భావిస్తే వియాన్ మల్డర్ స్థానంలో ఆడమ్ జంపా బరిలోకి దిగుతాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ పేస్ విభాగాన్ని ప్యాట్ కమిన్స్‌తో పాటు మహమ్మద్ షమీ, హర్షల్ పటేల్ నడిపించనున్నారు. ఈ ముగ్గురికి నితీష్ కుమార్ రెడ్డి అండగా నిలవనున్నాడు. వియాన్ మల్డర్ బరిలోకి దిగితే అతను కూడా పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు. షమీ ఫిట్‌నెస్‌పై సందేహాలున్నాయి. బౌలింగ్‌లో కమిన్స్‌తో పాటు షమీ రాణిస్తే ఆరెంజ్ ఆర్మీకి తిరుగుండదు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా రాహుల్ చాహర్ ఆడనున్నాడు. అయితే సన్‌రైజర్స్ జట్టులో 11 మంది బ్యాటర్లకు బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉండటం కలిసొచ్చే అంశం. ఇంపాక్ట్ ప్లేయర్లుగా సమర్జిత్ సింగ్, సచిన్ బేబీలు ఆడనున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా):ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అభినవ్ మనోహర్, వియాన్ మల్డర్/ఆడమ్ జంపా, ప్యాట్ కమిన్స్, హర్షల్ పటేల్, మహమ్మద్ షమీ, రాహుల్ చాహర్.ఇంపాక్ట్ ప్లేయర్స్: సమర్జిత్ సింగ్, సచిన్ బేబీ

# మైదానంలో నాకు అండగా నిలవండి

● ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తమ అభిమానులకు ఓ అభ్యర్థన చేశాడు. ఈ సారి తాను మైదానంలోకి అడుగుపెట్టిన ప్పుడు హేళన చేయకుండా అండగా నిలవాలని కోరాడు. బ్యాటింగ్ చేసే సమయం లో.. టాస్ సందర్భంగా మైదానంలోకి వచ్చినప్పుడు తనను ఎంకరేజ్ చేయాలని రిక్వెస్ట్ చేశాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో హార్దిక్ పాండ్యాను సొంత అభిమానులే గేలి చేసిన సంగతి తెలిసిందే. రోహిత్ శర్మను కాదని ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు కట్టబెట్టడాన్ని వారు జీర్ణించుకోలేకపోయారు. సీజన్ మొత్తం అతనిపై విమర్శలు గుప్పించారు. టాస్ సమయంలో.. బ్యాటింగ్ చేసేటప్పుడు రోహిత్ అని గట్టిగా అరుస్తూ దారుణంగా అవమానించారు. కెప్టెన్సీ ఆఫర్‌తోనే గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌లోకి వచ్చాడని, హార్దిక్ కారణంగానే రోహిత్ సారథ్యం కోల్పోయాడని ఫ్యాన్స్ ఆగ్రహానికి గురయ్యారు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. సొంత అభిమానుల చేత ఘోర అవమానానికి గురైన హార్దిక్ పాండ్యా తీవ్ర మానసిక క్షోభను అనుభవించాడు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి అద్భుతంగా పుంజుకొని టీమిండియా టీ20 ప్రపంచకప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. మరోవైపు ముంబై ఇండియన్స్ కూడా హార్దిక్ పాండ్యానే కెప్టెన్‌గా కొనసాగించింది. ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మీడియాతో మాట్లాడిన హార్దిక్ పాండ్యా అభిమానులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశాడు. 'నేను బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు నన్ను ప్రోత్సహించండి. నేను సిక్స్ కొట్టినప్పుడు గట్టిగా అరుస్తూ మరింత మద్దతు తెలపండి. టాస్ కోసం వచ్చినప్పుడు.. బౌలింగ్ చేస్తున్నప్పుడు కూడా నాకు అండగా నిలవండి. వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ జెర్సీ కలర్ తప్పా మరే రంగును చూడకూడదనుకుంటున్నా. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు గతేడాది అతనికి జరిగిన అవమానాన్ని మరిచిపోలేదనే విషయాన్ని సూచిస్తున్నాయి. నిషేధం కారణంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరమయ్యాడు. అతని స్థానంలో సూర్యకుమార్ యాదవ్ జట్టును నడిపించనున్నాడు.





# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

**- సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు**

బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.

# మాతృత్వపు మాధుర్యం ఆస్వాదిస్తున్నా...

**● తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక**



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్

**- అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్**

స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.






# జాక్ చిత్రం నుంచి కిస్ సాంగ్ విడుదల


**- బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్దూ**

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# రజనీ స్ఫూర్తితో లూసిఫర్‌లో సన్నివేశం

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ-సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు-చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు-చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ-బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.